

' టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి '

నవతెలంగాణ- హన్వాడ

టీడీపీ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని టీడీపీ జిల్లా నాయకులు ఎండి కాసిం అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. మహిళలకు డ్వాక్రా గ్రూపులో ఏర్పాటు చేసి రోజుకు ఒక రూపాయి పొదుపు చేసి ఆర్థిక స్వావలంబన సాధించారని గుర్తుచేశారు. డ్వాక్రా మహిళలకు బిల్డింగులు ఏర్పాటు చేసి వారి యొక్క ఆత్మగౌరాన్ని కాపాడాలని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొస్తే మరింత అభివృద్ధి చెందతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అంతరించిపోతున్న అంగడి

- దెబ్బతీస్తున్న సూపర్ మార్కెట్లు
- సంతలకు దూరమవుతున్న సామాన్యులు
- ఉపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులు
- ప్రపంచీకరణ వలన సామాన్యులకు కష్టం

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సంతలు అనగానే మనకు దేవరకద్ర, అడ్డాకుల, తెలకపల్లి ,కల్వకుర్తి ,నాగర్ కర్నూల్,బాలానగర్ వంటి అంగడీలు గుర్తుకొస్తాయి. 30 ఏండ్ల క్రితం కల్వకుర్తి, మండలం రఘుపతి పేటలో ఘనంగా సంత జరిగేది. బడ పారిశ్రామికవేత్తలు సూపర్ మార్కెట్లను ప్రారంభించడం వల్ల సంత పూర్తిగా కను మరగైంది.ఈ సంతకు పొలుమూరు గుట్టలపల్లి నడిగడ్డ అన్నారం జాజాల కోతారెడ్డిపల్లి, గౌరారం, మామిళ్ళపల్లి తదితర 30 గ్రామాల నుంచి మంది వచ్చేవారు. నేడు మండల కేంద్రాల్లో సూపర్ మార్కెట్లు ఆవిర్భవించడం వల్ల సంతల రూపం మారిపోయింది. బొట్టు బిల్లలు మొద లుకొని కొత్త బట్టల దాకా సంతలో లభించేవి. సామాన్యుల





ఆర్థిక పరిస్థితికి అనుకూలంగా ఇక్కడ ధరలు ఉండేవి. కూరగాయలు సబ్బు పిల్లలు పౌడర్లు కాటుక ఇలా అనేక వస్తువులు సంతలు లభించేవి. వారానికోసారి జరిగే ఈ సంత చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలు తమ బంధువులను కలుసుకునే వీలుండేది. ఇప్పుడు ఆ పరిస్థి తులు లేవు. కల్వకుర్తిలో సైతం సంత భారీగా జరిగేది. ఇప్పుడు కేవలం కూరగాయలకే పరిమితమైంది.గతంలో పండుగలు శుభకార్యాలకు కొత్త బట్టలు సంతలోనే కొనుగోలు చేసేవారు. ఇప్పుడు షో రూమ్ లో రావడంతో సంతలో అమ్మే బట్టలకు ఆదరణ తగ్గింది. నిత్యవసర సరుకులతో పాటుగా పశువుల సంత బలంగా జరుగుతుంది. మేకలు కోళ్లు సైతం సంతలలో అమ్మకాలు కొనుగోలు చేసేవారు. ఇది కూడా అమ్మే పరిస్థితులు లేవు. స్నేహ మటన్ దుకాణాలు ప్రతి మండలంలో ఉంటున్నాయి. పారిశ్రామిక ప్రపంచీకరణ వల్ల నేడు సంతలు కనుమరుగయ్యి అనేకమందిని రోడ్డున పడేశాయి.

ఉపాధి లేక వీధిన

సంతలో ఉపాధి పొంది అనేకమంది నేడు రోడ్డారు. సరుకు ఉన్న కొనుగోలు చేసే పరిస్థితులు లేవు. గొంగడి వ్యవసాయ పనిముట్లు మహిళల అలంకరణ వస్తువులు కుంకుమ చర్మంతో తయారు చేసిన చెప్పులు అనేకం అమ్ముకునేవారు. ఇప్పుడు ఇవన్నీ పెద్ద పెద్ద షోరూంలలో లభిస్తున్నాయి. వల్ల వీటిని నమ్ముకుని బతికేవారు రోడ్డున పడ్డారు. ఇలాంటి వ్యక్తులను గుర్తించి వీరికి ఉపాధి కల్పించి ఆదుకోవాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరు తున్నాయి.

సంత మా ఊరి సంత వారానికోసారి జోరుగా సాగేటి సంతా మా ఊరి సంత అన్న ప్రజా కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న రాసిన పాట సంత పూర్వ వైభవానికి అద్దం పడుతుంది. అయితే సూపర్ మార్కెట్లు, డిమార్ట్,రిలయన్స్ వచ్చి సంతను కనుమరుగయ్యేలా చేస్తున్నాయి. ప్రపంచీకరణ వల్ల చిన్న చిన్న పట్టణాలలో చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. బడా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేస్తున్న సూపర్ మార్కెట్ల వల్ల అంగడీలు అంతరించిపోతున్నాయి.

ఉపాధి కోల్పోయిన వారిని ఆదుకోవాలి

పారిశ్రామికీకరణ ప్రపంచీకరణ వల్ల ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వమే ఆదుకోవాలి. ముఖ్యంగా చిరు వ్యాపారులను గుర్తించి ఆర్థిక సహాయం చేయడం ద్వారా వీధి బతుకులు వెలుగులు నింపాలి. గతంలో సంతలో అనేకమంది ఉపాధి పొందేవారు. నేడు సంతలో లభించే వస్తువులు రిలయన్స్ డిమార్ట్ వంటి షో రూములలో లభిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సాగు చేసే వస్తువులను సైతం పారిశ్రామికవేత్తలు హైజాక్ చేసి సూపర్ మార్కెట్లో అమ్ముతున్నారు. వీటివల్ల ఉపాధి కోల్పో యిన బలహీన వర్గాల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

పొదిల రామయ్య,
సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి



తెలంగాణ వంటి సెక్యులర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదు

- తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ వంటి సెక్యులర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ కమలా నెహ్రూ కాలనీలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సబ్బండ వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో హోం మంత్రి మహమూద్ అలీతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పార్టీ పాలన అద్భుతంగా కొనసాగుతోందని తెలిపారు. ఇంత సెక్యులర్ ప్రభుత్వంలో దేశంలో మరెక్కడా లేదని మంత్రి తెలిపారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ విక్రయిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తుందని ఆయన విమర్శించారు. సమైక్య రాష్ట్రంలో మహబూబ్ నగర్ లో 15 రోజులకు ఒకసారి తాగునీళ్లు వచ్చేవని, అప్పన్నపల్లి రైల్వే గేట్ పడితే అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లే వారి పరిస్థితి దయనీయంగా ఉండేదని, చదువులు పూర్తయ్యాక ఉద్యోగాలు లేక ముంబై, దుబాయ్ వలస వెళ్లాల్సిన దుస్థితి ఉండేదని మంత్రి గుర్తు చేశారు. అప్పుడు కనీసం ఒక్క మైనారిటీ గురుకులం కూడా లేకుండేదన్నారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు కులం మతం పేరిట కుట్రలు చేస్తున్న నేతలు చివరకు పరిశ్రమలను కూడా కాలుష్యం పేరిట విష ప్రచారం చేస్తూ అడ్డుకునే కుట్రలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. దివిటిపల్లి, అంబటిపల్లి, ఎదిర ప్రజలు బస్సుల్లో తిరుపతి వెళ్లి బ్యాటరీ పరిశ్రమను ప్రత్యక్షంగా పరిశీలించి వచ్చారని అక్కడ కనీసం ఎలాంటి కాలుష్యం లేదని వారే గుర్తించారని మంత్రి తెలిపారు. 30 ఏళ్ల కిందట నిర్మించిన లెడ్ ఆసిడ్ బ్యాటరీ పరిశ్రమలోనే కాలుష్యం లేకుంటే కాలుష్యాన్ని నిర్మూలించేందుకు నిర్మిస్తున్న లిథియం గిగా సెల్ పరిశ్రమలో ఎలా కాలుష్యం ఉంటుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గంగా జమునా తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక అని, లౌకిక వాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ చైర్మన్ అన్వర్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ హనీఫ్, ఇక్బాల్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది కవిసమ్మేళనం



మహబూబ్ నగర్ : శ్రీ శోభకృత్ నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని పాలమూరు సాహితి, లుంబిని పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ పట్టణంలో గల లుంబిని పాఠశాలలో ఉగాది కవిసమ్మేళనం, ఉగాది పుర స్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడా, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమా జాన్ని సంస్కరింపజేసేదే కవిత్వమని అలాంటి కవిత్వమే సమాజంలో నిలుస్తుందన్నారు. పాలమూరు జిల్లా సాహిత్యపరంగా ముందు వరుసలో ఉందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మానవతా విలువలు మృగ్యమైపోతున్నాయని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కవులపై ఉందని అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా కవిసమ్మేళనం నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు.ప్రముఖ పరిశోధకులు డాక్టర్ పి. భాస్కరయోగి ,లుంబిని హైస్కూలు డైరెక్టర్ కె.లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ నిర్వహించారు. అనంతరం ప్రముఖ కవులైన వల్లభాపురం జనార్ధన, పులి జమునలకు శ్రీ శోభకృత్ఉగాది పురస్కారాలను అందించారు. కవిసమ్మేళనంలో ప్రతి కవిని మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, బీజేపీ నేత కొండయ్య, ఎస్.విజయకుమార్, జగపతిరావులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కంటే.. కట్టెల పొయ్యి మిన్న

నవతెలంగాణ - బాలానగర్



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ,వంట గ్యాస్ ,ధరలు నెలకొకసారి పెంచడంతో గ్యాస్ వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక గ్యాస్ సిలిండర్ ధర 14 కిలోల గాను 1300 రూపాయలు తీసుకు ంటు న్నారు. తక్కువ ఖర్చు అవుతుందని గిరిజనులు తమ తమ పొలాల వద్ద వంటచేరుకుని వివిధ రూపాలలో తమ ఇండ్లకు చేర్చుకొని నిలువ చేసు కుంటున్నారు.ఈ గ్యాస్ ధర భరించలేమని వంటచేరకే దిక్కని పలు గ్రామాల గిరిజ నులు తెలిపారు.గ్యాస్ అయిపోయింది అంటే బుక్ చేయాలి బాలానగర్ . షాద్నగర్. జడ్చర్ల .ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుంది బ్లాక్ ధరలో 1300 రూపాయలుగా తీసుకొని విక్రయిస్తున్నారు. గ్యాస్ ధర భరించలేని పరిస్థితిలో వంటచేరకే దిక్కని స్థానికులు తెలిపారు.

'ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమించండి '



బాలానగర్ : నిత్యం జాతీయ రహదారిపై ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగు తున్నప్పటికీ పోలీస్ శాఖ ట్రాఫిక్ నిబంధనల ప్రకారం చౌరస్తాల వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయని ప్రయాణికులు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడాలి వద్ద జాతీయ రహదారిపై ట్రాఫిక్ కానిస్టేబుల్ లేకపోవటంతో ఇటు షాద్‌నగర్ , జడ్చర్ల నుండి భారీ వాహనాల సైతం అతివేగంగా రావడంతో గతంలో ప్రమా దాలు భారీగా జరిగాయి. నేడు పోలీసులు బ్రాడ్ గేట్లు ఏర్పాటు చేయడంతో కొంతవరకు ప్రమాదాలు తగ్గినట్లు బాలానగర్ ఎస్ఐ జయప్రకాష్ తెలిపారు. ప్రతి శుక్రవారం బాలానగర్లో సంత జరుగుతుంది. సంతసమయంలో కూడా ట్రాఫిక్ కానిస్టేబుల్ లేకపోవడంతో ప్రాణాలు అరచేత పట్టుకొని వ్యాపారులు కొనుగోలుదారులు రోడ్డు దాటాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను బాలనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరారు.

'జన సైన్యం ద్వారానే బడుగులకు న్యాయం '





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జన సైన్యం ద్వారానే బడుగులకు న్యాయం జరుగుతోందని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, వంగ లక్ష్మణ్ గౌడ్ అన్నారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గం, బిజినపల్లి మండలం, లింగసానిపల్లి గ్రామ నాయకులు ఆంజనేయులు, లక్ష్మణ్, గ్రామంలోని జనసైనికుల ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ ఆదివారం నిర్వహించారు. బస్ స్టాప్ సమీపంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం జనసేన జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రవంగ లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపు లింగసానిపల్లి గ్రామం నుంచి మొదలవుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు అందటం లేదు. సొమ్ము ఒకరిది - సోకు ఒకరిది అన్నట్టుగా ఈ పాలన ఉందన్నారు.అధికార పార్టీ నాయకులు ప్రజల సొమ్ముతో వారి పార్టీ కార్యాలయాలు నిర్మించు కుంటూన్నారనీ విమర్శించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా తెలంగాణ రాష్ట్రంలో రెండో స్థానంలో ఉంది అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు.లింగసానిపల్లి గ్రామం నుంచి మొదలైన జనసేన జెండా ఆవిష్కరణ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో జెండా ఎగరేస్తామన్నారు. అనంతరం మహబూబ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని ప్రతి పల్లెలో జనసేన పార్టీకి దక్కుతున్న ఆదరణను చూస్తుంటే చాలా సంతో షంగా ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నించడానికి జనసైనికులు వంగ లక్ష్మణ్ గౌడ్‌గారి అడుగులో అడుగేసుకుంటూ పార్టీని మరింత బలపరచలని కోరుకుంటున్నాను అన్నారు.కార్యక్రమంలో బైరపోగు సాంబ శివుడు , గోపాస్ కుర్మన్న , ఏమ్ రెడ్డి రాకేష్ రెడ్డి ,నాగర్ కర్నూల్ నియోజకవర్గ నాయకులులిగోపాస్ రమేష్, వంగ విజయ్ భాస్కర్ గౌడ్, కొడిగంటి సాయి కుమార్, సూర్య, వంశీ రెడ్డి, రాజు నాయక్, దేవేందర్, శివయ్య, రామన్న, మహేష్, వెంకటేష్ నాయక్, శివాజీ, విష్ణు, భాస్కర్, మహేష్, మల్లేష్, జీలందర్, శివ, విష్ణు, అశోక్, బలకృష్ణ, ఈశ్వర్, ఎడ్ల రాకేష్, సంతోష్, సందీప్, పూస శివ, లాలూ ప్రసాద్, మంగ శివ, అరవింద్, సురేష్, శివ, జనసైనికులు పాల్గొన్నారు.

నాడు దుర్గంధం- నేడు నందనవనం : మంత్రి



మహబూబ్ నగర్ : దుర్గధభరితంగా, మురికి కూపంగా ఉన్న పెద్ద చెరువును సుందర, నందన వనంగా తీర్చి దిద్దేదుకు గత నాలుగైదేళ్లగా ఎంతో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆది వారం ఉదయం రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్, ముంబై, అహ్మదా బాద్‌కు చెందిన టూరిజం కన్సల్టెంట్లతో మినీ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు, ఐలాండ్, సస్పెన్షన్ బ్రిడ్జి, శిల్పారామాలను సందర్శించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... పెద్ద చెరువు ప్రాంతం గతంలో దుర్గంధ భరితంగా ఉండేదని, కాలు పెట్టేందుకు కూడా సందులేని విధంగా మురికి తుమ్మ చెట్లు, కంప, చెత్త చెదారం ఉండేదన్నారు. గత నాలుగు ఐదు ఏళ్ళుగా ఎంతో శ్రమించి నందనవనంగా తీర్చిదిద్దామన్నారు. శిల్పారామంలో మినీ వండర్ లా, అడ్వెంచర్ పార్కు, ఫుడ్ కోర్టులు వంటివి ఏర్పాటు చేసి పట్టణ వాసులకు మంచి పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే నంబర్ వన్ పర్యా టక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో ముందుకు వెళు తున్నట్లు వెల్లడించారు. రానున్న రెండు, మూడు నెలల్లో పనులన్నీ పూర్తి చేసి ప్రజలకి అందు బాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. ట్యాంక్ బండ్, ఐలాండ్, నక్లెస్ రోడ్డు, తీగల వంతెనతోపాటు పట్టణవాసులు ఉదయమే నడక కోసం నాలుగు కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితోపాటు కేసీఆర్ అర్బన్ ఎకో పార్కు, మన్యంకొండ టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి తెస్తానని తెలిపారు కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ మనోహర్, మున్సిపల్ ఇంజనీర్ బెంజమిన్, కౌన్సిలర్లు రామ్ లక్ష్మణ్, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, శిల్పారామం మేనేజర్ నిరంజన్ రెడ్డి, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

హన్వాడ మండలాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం



హన్వాడ : మండలంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు తీసుకువచ్చి మండలంలోని ప్రతి చెరువు నింపి ఎండాకాలంలో నలుగురు పారిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సూచించారు ఆదివారం మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. 20 లక్షలతో వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఇబ్రహీంబాద్ గ్రామంలో 25 లక్షలతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లను ప్రారంభించారు. 20 లక్షలతో నిర్మాణం చేపట్టిన ముదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు మండల కేంద్రంలో 74 మంది లబ్దిదారులకు 74 లక్షల ఒక వెయ్యి ఒక వంద 84 రూపాయల చెక్కును కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు అందజేశారు. హన్వాడ మండలానికి 8 ఏళ్లలో 292 కోట్లు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జెడ్పీటీసీ విజయనిర్మల, రమణారెడ్డి ,కొండ లక్ష్మయ్య స్థానిక సర్పంచులు నీరటి వసంత, శ్రీనివాస్ ,చెన్నారెడ్డి, గిరిజమ్మ నాయకులు బెస్త యాదయ్య, కురుమూర్తి గౌడ్ నారాయణ రెడ్డి ,బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్లు పి బాలకృష్ణయ్య, కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి :సీఐటీయూ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కార్మిక చట్టాల రక్షణ కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి కార్మికులు భారీగా ప్రజలు తరలిరావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో చలో ఢిల్లీ గోడపత్రికను నాయకులు జాంగిర్, సత్యం, భరత్ తదితరులు కలసి విడుదల చేశారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జంతర్ మంతర్ దగ్గర జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు

మహబూబ్ నగర్ : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5వ తేదీన జరుగు చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోరారు.ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చలో ఢిల్లీ గోడపత్రికను సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి, మునగాలరాములు, గ్రామపం చాయతీని జిల్లా ఉపాధ్యక్షులు రవి సాగర్ ,ఈర్ల రాములు





విడుదల చేశారు. గోడ పత్రికను విడుదల చేసిన వారిలో సురేందర్, బాబు,కుమార్ చందు ,దేవదానం ,బాలయ్య ఇర్మియ ,అశోక్ పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : ఏప్రిల్ 5వ చలో ఢిల్లీ కార్యక్రమాలు కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కే గోపాల్ అన్నారు. ఆదివారం సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో భూత్పుర్ మండల కేంద్రంలో మూడు సంఘాల కార్మికులతో వి. కురుమూర్తి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు జి.నారాయణ ,మీడింటి నరసింహ,పెద్ద నరసింహ, వెంకటయ్య,మాసమ్మ భారతమ్మ పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే లక్ష్యం

ముఖాముఖి

- మేస్త్రీ నుంచి ముడా చైర్మన్ దాక
- సీఐటీయూ నుండే క్రమశిక్షణ నాయకుడిగా ఎదిగా...
- గంజి వెంకన్న ముడా చైర్మన్, మహబూబ్‌నగర్



మాది వ్యవసాయ కుటుంభం. వెనకబడిన సమాజాన్ని అధ్యయనం చేశాను. బవన నిర్మాణ రంగంలో మెస్త్రీ నుంచి మున్సిపల్ కౌన్సిలర్‌గా నేడు ముడా చైర్మన్ వరకు ఎదిగాను. సీఐటీయూ రంగంలో ఉండి క్రమశిక్షణ కల్గిన నాయకుడిగా ఎదిగాను.ఇటీవల ముడా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన గంజి వెంకన్న నవతెలంగాణతో ముఖాముఖి..

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ : కుటుంబ నేపథ్యం వివరాలు తెలపండి ?

గంజి : మాది వ్యవసాయ కుటంబం. అమ్మ ఎల్లమ్మ, నాన్న ఎల్లయ్య. నాకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నది. వాళ్లు తమ కాళ్లమీద బతుకుతున్నారు. మాక ఇప్పటికీ 25 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. మొదట మాది హన్వాడ మండలం వేపూరు నుండి ఇక్కడికి వచ్చారని మా తాత గారు చెప్పారు. ఏదో ఘటన వల్ల వనపర్తి రాణి సహకారంతో మహబూబ్‌నగర్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నామని తెలిసింది.

నవతెలంగాణ : మీరు రాజకీయ ప్రవేశం ఎలా జరిగింది ?

గంజి : నేను చిన్నప్పటి నుంచి పేదల కోసం ఏదో చేయాలన్న తపన ఉండేది. అందుకే నేను మేస్త్రీ పనులు చేస్తుండగానే సీఐటీయూలో పనిచేశాను. అంతర్జాతీయ మేడే ఉత్సవాలకు సైతం వెళ్లాను. అక్కడే నేను క్రమ శిక్షణ కల్గిన లక్షణాలను నేర్చుకున్నాను. ఆతర్వాత కాంట్రాక్టు పనులు చేయించాను. నేడు ఏనాడు ప్రజావ్యతిరేక పనులు చేయలేదు. ఆతర్వాత నేను న్యూ ప్రేమ్‌నగర్ నుంచి కౌన్సిలర్‌గా సతంత్ర్య అభ్యర్థిగా గెలిచాను. ఆ సమయంలో నేను కాలనీకి అన్ని రకాలుగా అభివృది చేశాను.ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబరుగా పనిచేశాను. నాయొక్క మంచితనమో లేక సామాజిక వర్గమే కాని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నాకు ముడా చైర్మన్ బాధ్యతలు అప్పగించారు.

నవతెలంగాణ : ముడా చైర్మన్‌గా మీరు ఎటువంటి బాధ్యతలు నిర్వహించాలి ?

గంజి : ఇప్పటివరకు ముడా ఎమ్మెల్యే కలెక్టర్, మున్సిపల్ పరిధిలో ఉంటుంది. మంత్రి కలెక్టర్ పరిశీలకులుగా ఉంటారు. 12 మండలాల పరిధిలో 120 గ్రామాలు ముడా పరిధిలోకి వస్తాయి. చెట్లు పెంపకం, పార్కులను ఏర్పాటు చేయడం వాటి నిర్వహణ బాధ్యత ముడా పరిధిలోనే ఉంటుంది.

నవతెలంగాణ : తెలుగు సామాజిక వర్గం కోసం మీరు చేసిన కృషి ?

గంజి : తెలుగు సమాజిక వర్గం కోసం కొన్ని ఏళ్ల క్రితమే నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేశాం. ఇప్పుడు అక్కడ ఒక రేకులతో కూడిన షెడ్డు ఉంది. మంత్రి సహకారంతో రూ.2కోట్లు మంజూరు చేయించాం.

నవతెలంగాణ : మీరు ప్రజలకు ఇచ్చే సందేశం ఏమిటి ?

గంజి : ప్రజలు అభివృద్ధిని ఆస్వాధించాలి. నాయకుల మాట ప్రజలు పెడచెవిన పెట్టడం సరికాదు.నాయకులు సైతం ఇచ్చిన హామీలు మరవడం సరికాదు.నాకు మంత్రి ఉన్న శ్రీనివాస్ గౌడ్ టీమ్‌లో పనిచేయడం గర్వంగా ఉంది.వారానికి ఒక సారి వచ్చే నీళ్లతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడేవారు. ఇప్పడా పరిస్థితులు లేవు. అబి వృద్ధికి ప్రజలు సహకరించాలి.

నవతెలంగాణ : మీ అభిరుచులు ఏమిటి ?

గంజి : తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ అంటే ఇష్టం. అంతకు ముందు పనిచేసిన చంద్రబాబు సైతం నాకు గౌరవమే. తెలుపు, ఎరుపు, గులాబి రంగు అంటే ప్రేమ. నాకు పాత తరం సీనిమాలు పాటలు అంటే ప్రీతి. ముఖ్యంగా తిరుపతి, శ్రీశైలం వంటి క్షేత్రాలు చూడాలని పిస్తోంది. మాంసాహరం అంటే ఇష్టం.


'రాష్ట్రంలో కుటుంబపాలన కొనసాగుతోంది '



మహబూబ్ నగర్ : తెలం గాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగు తున్నదని గోవా మాజీ పీసీసీ అధ్యక్షులు, హాత్ సే హాత్ జోడో రాష్ట్ర ఇన్చార్జీ గిరీష్ చోడాంకర్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఎన్నికలప్పుడు దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని మాట మార్చినట్లు ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రోజు రోజుకు ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని పీఎం నరేంద్రమోదీ, ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేసినట్లు విమర్శించారు. ఢిల్లీలోని పెద్ద మోదీ, తెలంగాణలోని చిన్న మోదీ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపించారు. ఈ ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, దేశ ప్రజలను ఏకం చేయడం కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాల్లో చేపడుతున్న హాత్ సే హాత్ జోడోయాత్ర ద్వారా ప్రజలతో మమేకమవుతున్నట్లు గిరీష్ చోడంకర్ తెలిపారు. ఈ యాత్రలో ప్రజలు పడుతున్న కష్ట, నష్టాల గురించి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. హాత్ సే హతే జోడో యాత్రను పొడగించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శులు ప్రదీప్ గౌడ్, వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి :



ఏప్రిల్5నఢిల్లీలోనిర్వహించే మహా ర్యాలీని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లా పూర్ మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల అమలు చేయాలని , బీజేపీ ప్రభుత్వం అధికారం కొస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న వాగ్దానాన్ని నెర వేర్చాలన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5 న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న కార్పొరేటర్ మతోన్మాద బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్5న జరుగుచలో ఢిల్లీ 10 లక్షల మందితో ర్యాలీ నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఆ కార్యక్రమానికి వేలాదిమంది ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివవర్మ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఎం భాస్కర్ నాయక్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బి బాలపీర్ ,ఆవాస్ జిల్లా నాయకులు సలీం, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి మహమూద్,కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు, నాగరాజు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తరుణ్, రామకృష్ణ, శ్రీకాంత్, చరణ్, తదితరులు పాల్గొన్నారు .



శాసనమండలి డిప్యూటీ స్పీకర్‌కు ఘన సన్మానం

వనపర్తి రూరల్ : హైదరాబాద్‌లోని కర్మన్ ఘాట్ చంద్ర గార్డెన్లో జరిగిన రాష్ట్ర ముదిరాజ్ మత్స్య సహకార సంఘం ఆత్మీయ సమ్మేళనంలో శాసనమండలి డిప్యూటీ స్పీకర్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్‌ను వనపర్తి ముదిరాజ్ మత్స్య సహకార సంఘం నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ మత్స్యకారులకు చాపపిల్లల పంపిణీ, ప్రమా దంలో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు బీమా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో అత్యంత విలువైన మూడు కోట్ల స్థలాన్ని జిల్లా మత్స్యకార సంఘ భవనానికి స్థలం కేటాయించిన ఘనత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ముదిరాజులు ఐక్యతతో సామాజిక , రాజకీయ, ఆర్థిక విద్యాపరంగా ఎదగాలని ఆకాంక్షించారు.బీసీ డీ నుంచి బీసీ – ఏ గ్రూపు లోకి మార్చాలని కోరారు. ఈ సమ్మేళనంలో రాష్ట్రంలో మత్స్యకారుల జీవన స్థితిగతులపై చర్చించారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ ,కంచరవి, టపాకల మహేష్, పుట్ట బాలరాజు, సుక్క శేఖర్, సంద రంగస్వామి ,మేకల వెంకటస్వామి, ఉందేకోటి నాగేంద్రం, వాకిటి నారాయణ,ఎ పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



ఆత్మకూరు : నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో 18వ న్యూ మంక్య కుంగ్‌ఫూ పోటీలను ఆదివారం నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌లో ఆత్మకూరు విద్యార్థులు ప్రతిభ కనబర్చి వివిధ మోడల్స్ సాధించారు. అరవింద్ గోల్డ్ మెడల్, శివశంకర్ గోల్డ్ మెడల్, గౌరీ శంకర్, గోల్డ్ మెడల్, భవ్య గోల్డ్ మెడల్ ,జీవిత గోల్డె మెడల్, కవిత గోల్డ్ మెడల్, అనిత సిల్వర్ మెడల్ ,నాగలక్ష్మి సిల్వర్ మేడల్ సాధించినట్లు కరాటే మాస్టర్ నరేందర్ పేర్కొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : చలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు కోరారు. ఆదివారం వనపర్తి జిల్లా మదనాపురం మండలకేంద్రంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం కోసం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి , తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పర మేశ్వర చారి, తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాలలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలపై పెను భారం మోపుతూ కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు , కూలీలు అధిక సంఖ్యలో పా ల్గొని విజయవంతం చేయాలని పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏ బు చ్చన్న, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వెంకట్రాములు , చెన్నయ్య , వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి, చీర్ల ప్రసాద్, సీఐటీయూ నాయకులు విష్ణు , నాగ రాజు , గోపాల్ , మణివర్ధన్ , మన్యం, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి : సీఐటీయూ



వీపనగండ్ల : కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం,రాజు కోరారు. మండల మండల కేంద్రంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరు తూ సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కా ర్మిక, కర్షక మైత్రి మండల సదస్సును వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకలాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అవలం బిస్తుం దని న్నారు. ప్రజా సంపద మొత్తం దోచి బడా కార్పొరేట్ సంస్థలకు పణ ంగా రాయితీల రూపంలో ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షే మాన్ని గాలికి వదిలేసి పేదరికం, నిరుద్యోగం లాంటి రంగాల్లో భారతదేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కార్మిక రంగానికి ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచా లన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలని డిమా ండ్ చేశారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. వ్యవసాయ మార్కెట్లో దళారీ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని తదితర డిమాండ్ల సాధనకు ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ లో లక్షలాది మంది కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా, రైతు సంఘం నాయకులు సీహెచ్ వెంకటయ్య, నిరంజన్ , రామకృష్ణ, ఏసయ్య, కార్మిక సంఘం నాయకులు శీను , సత్యం , సీఐటీయూ నాయకులు రమణ గౌడ్ , బత్తులరాముడు కమల, సుజాత, సువర్ణ ,మహేశ్వరి,పద్మమ్మ పాల్గొన్నారు.

పట్టణ అధ్యక్షునిగా మురళి సాగర్



వనపర్తి : సగర సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షునిగా సోగూరు మురళి సాగర్ ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ సగర సంఘం భవనంలో పట్టణ సగర కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సగర సం ఘం వనపర్తి పట్టణ అధ్యక్షుడుగా సుగూరు మురళి సాగర్, ప్రధాన కార్యద ర్శిగా రావుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చీర్ల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షు నిగా పోతులపల్లి రాజులు ఎన్నికయ్యారు. కమిటీ ఉపాధ్యక్షులుగా చీర్ల శాంతన్న, అంకుల్ మన్యం, గుంటి రామాం జనేయులు, సహాయ కార్యదర్శిగా రాఘవేందర్ సాగర్, న్యాయ సలహా దారుగా రాజు సాగర్ను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ తప్పకుండా సగరసంఘానికి సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్.బీ ఆంజనేయులు, రాష్ట్ర ఉపా ధ్యక్షుడు చిలుక సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణుసాగర్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు గుంటి వినోద్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు సాగర్, వనపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడు మహేష్ సాగర్, చీర్లపెద్దనాగులు, చీర్ల జనార్ధన్ సాగర్, మార్కెట్ డైరెక్టర్ చీర్ల శ్రీనివాసులు, చీర్ల గోవర్ధన్ సాగర్, గుంటి బుచ్చన్న సాగర్, చంద్రుడు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

వనపర్తిడెస్క్ : సీఎం సహాయ నిధి నుంచి మంజూ రైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకూ లబ్ధిదారులకు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఒకటి అమర చింత మండలానికి చెందిన బీ. లక్ష్మి భర్త బీ రాజు కు రూ.60 వేల చెక్కు, జానకి కేరాఫ్ హర్షవర్ధన్‌కు రూ. 58వేల చెక్కు, అరుణ భర్త మైపాల్ కు రూ. 42 వేల చెక్కు, చిన్న సవరణ తండ్రి సవరణ కు రూ.32 వేల చెక్కును అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయడంతో వాటిని అందజేయడం జరిగిందని తెలిపారు.

బైక్ షోరూం ప్రారంభం

ఆత్మకూరు : పట్టణంలోని శ్రీరాంనగర్ రైల్వే స్టేషన్ రోడ్డులో నూతన శివ సాయి ఏడీఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పెట్రోల్ ధరలు పెరిగినందున ఎలక్ట్రానిక్ వెహికల్ ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, కౌన్సిలర్ మండల రామకృష్ణ , షోరూం యజమానులు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలను గ్రామంనుంచి వెలివేయాలి

ఆత్మకూరు : మండలంలోని బాలకిష్టపురం గ్రామంలో శనివారం సాయంత్రం వీధి కుక్కలు ఇద్దరు చిన్నారులపై దాడి చేశాయి. గ్రామానికి చెందిన అమీన పెద్ద కుమారుడు మదర్ , కుంటి ఆశన్న మనవడిని వీధి కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వనపర్తి పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ఆసుపత్రి వైద్యులు సూచించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. వీధి కుక్కలను గ్రామం నుంచి వెలివేసే విధంగా తగుచర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు మహిముద్, వార్డు సభ్యుడు చిరంజీవి ఒక ప్రకటనలో కోరారు.

కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్
- జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ - వనపర్తి

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజానీకం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. ఆదివారం జనచైతన్య యాత్రకు సంబంధించిన పోస్టర్లను వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి 29 వరకు జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలల్లోని అన్ని జిల్లాలను కలుపుకొని నిర్వహించే ఈ యాత్రలో రాష్ట్ర, జిల్లా నాయకత్వం ప్రజలను చైతన్యం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాస్వామికవాదులు ,తాత్విక వాదులు, మేధావులు, యువత, మహిళలు, పెద్ద ఎత్తున భాగస్వాములై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోదీ, అమిత్‌షా ల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల ప్రజాధనాన్ని కట్టబెడుతూ ప్రజలపై పెను భారం మోపుతూ.. 23 కోట్లమందిని పేదలుగా మార్చారని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమంతో పాటు అన్ని విధా లుగా అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెప్పి ప్రపంచ మానవ అభివృద్ధి ఆకలి సూచికలో మన దేశం 141 వ స్థానానికి దిగజార్చారని ఎద్దేవాచేశారు.ఒకే భాష ఒకే పేరు తో హిందీని సంస్కృతాన్ని రుద్దడం, విద్యను కాషాయీకరణ చేయడం, ఒకే మతం అంటూ మతాంతర దాడులు, దౌర్జ న్యాలు చేయడం, దళిత, గిరిజన, మహిళ ,మైనార్టీ, బీసీలపై నిత్యం దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాం గాన్ని దుర్వినియోగం చేస్తూ న్యాయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజలను చైతన్య వంతం చేసి సంఘటిత పోరా టాలకు సిద్ధం చేసేందుకు జరుగుతున్న యాత్రలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టఆంజనేయులు, జిల్లా నాయకులు జీ. దేవేందర్, కురుమయ్య ,పరమేశ్వర చారి, రమేష్ ,మదన్, ఉమా, సాయిలీల, నందిమల్ల రాములు, గటన్న, బీసన్న, మండ్ల బాలస్వామి, చుక్క పెంటయ్య, మద్దిలేటి పాల్గొన్నారు.



పోరాటాలకు సిద్ధం కావాలి : జీ. బాలస్వామి



పెబ్బేరు : వేణుగోపాలస్వామి ఆలయ భూమిని కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆలయ భూమి పరిరక్షణ సమితి అధ్యక్షులు గోనెల బాలస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరిగే సంత స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేణుగోపాలస్వామి ఆలయ భూమిలో గత 40 సంవత్సరాల సంవత్సరాల నుంచి సంత జరుగుతుందన్నారు. వేణుగోపాల స్వామి ఆలయం పేరిట అప్పట్లో ప్రభుత్వం 30 ఎకరాల 19 గుంటల భూమి ఉందని పేర్కొన్నారు. కొంతమంది స్వార్థపరుల కారణంగా భూమి అక్రమార్కుల చేతిలోకి వెళ్లిపోతుందని పెబ్బేరు సంత పరిరక్షణ సమితి సభ్యులు వాపోయారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ పెద్దలు , యువజన సంఘాలు , కుల సంఘాలు ఆలయ భూమిని కాపాడుకునేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆలయ పూజారులకు ఇచ్చిన ఓవర్సీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమని హెచ్చరించారు. స్థలాన్ని కాపాడుకునేందుకు ఆందోళన కార్యక్రమాలు చేపడ తామన్నారు. ఈ నెల 21న వేణుగోపాల స్వామి ఆలయం నుంచి పాల్ కార్యాలయం వరకు మౌన దీక్ష, 24న మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన, ధర్నా , 26న పెబ్బేరు బందుకు పిలుపునివ్వనున్నట్లు పేర్కొన్నారు.తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.కార్యక్రమంలో సభ్యులు గోనెల సహదేవుడు, దయాకర్‌రెడ్డి ,ఎల్ల స్వామి ,చిట్టిబాబు, విజయ వర్ధన్ రెడ్డి, మేకల ఎల్లయ్య ,బల రాం నా యుడు, వెంకటరమణ, బసవరాజ్ గౌడ్ ,వీరారెడ్డిలతో పాటు రాజకీయ పార్టీల నాయకులు,పెబ్బేరు వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

మూలధన పెట్టుబడిని పునరుద్ధరించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ - వనపర్తి

ఆర్టీసీని బలో పేతం చేయాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మూలధన పెట్టుబడిని పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జే.వీ. స్వామి డిపో అధ్యక్షులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టాంజనేయులు, జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ లక్ష్మి, శివలీల, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీ. కృష్ణయ్య, నాయకులు హమీద్ భవనం నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డీ. కుర్మయ్య, కేవీపీఎస్ నాయకులు గట్టయ్య హాజరై మాట్లాడారు. టీఎస్ఆర్టీసీ కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించాలని, 2017 , 2021 వేతన సవరణ వెంటనే చేయాలని కోరారు. వనపర్తి ఆర్టీసీ డిపో కార్యదర్శి డీ. కృష్ణయ్యకార్మిక, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి రాము



వీపనగండ్ల : సంక్షేమ బోర్డు ఏర్పాటుపై ప్రభుత్వం ప్రకటన చేయాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము కోరారు. ఆదివారం మండలకేంద్రంలో మండల డ్రైవర్స్ యూనియన్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమంలో ఫోర్ట్ డ్రైవర్స్ రవాణారంగంలో అన్ని రంగాల కార్మికులతో పాటు రవాణా కార్మికులు పాల్గొన్నారన్నారు. తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతాయని ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆశించినప్పటికీ పభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోగా వారిపై విపరీతమైన పెనాల్టీలు వేస్తుందని ఆరోపించారు.జిల్లావ్యాప్తంగా రవాణా వాహనాల పన్ను మూడు కోట్లు బకాయి ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు.. అధికార యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాలకు రూ.200ల అపరాధ రుసుం వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆదాయాలు పెరుగక ఒక పక్క ఇబ్బందులు పడుతున్న కార్మికులను ఈ విధంగా వేధించడం తగదన్నారు. 2019 మోటార్ వాహన చట్టంలో తెచ్చిన సవరణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్మయ్య, జిల్లా నాయకులు అశోక్ రెడ్డి , మండల నాయకులు శంకర్ , కుమార్ , రాంబాబు , రాజు , వీరస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కనుసన్నల్లోనే పేపర్ లీక్ : కాంగ్రెస్



ఆత్మకూరులో..



పెబ్బేరులో..



అమరచింతలో..

పెబ్బేరు : ప్రభుత్వ కనుసన్నల్లోనే పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏ. విజయ వర్ధన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో రోడ్డుపై బేటాయించి ధర్నా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ సింగరేణి పరీక్ష, కాని స్టేబుల్ పరీక్షల్లో అవకతవకలు, గ్రూప్ 1 పరీక్ష ప త్రాలు ,టౌన్ ప్లానింగ్ పరీక్షల పత్రాలు లీక్‌ల వ్యవహారం చేపడ్తూ.. యువత జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నాదన్నారు. బీఆర్ఎస్‌ను భూ స్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్ర మంలో డీసీసీ కార్యదర్శి మొగిలి సత్యారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ వెంకటేష్ , సా గర్, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మణ్యం, బుచ్చన్న యాదవ్, కాం గ్రెస్ సీనియర్ నాయకులు బుర్రమోని రాములు యాదవ్, నరేందర్ రణధీర్‌రెడ్డి, ధూపం సర్వేష్, మాజీ డైరెక్టర్ రాములు, జిల్లా సోషల్ మీడియా కో– కోఆర్డినేటర్ చంద్రశేఖర్, బీసీసెల్ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు, నర సింహ నాయుడు, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహం గీర్, యూత్ అధ్యక్షులు భాను, టౌన్ కాంగ్రెస్ సీని యర్ నాయకులు నాయకులు ఎం.డీ షకిల్, గౌని యుగేందర్‌రెడ్డి,జగదీశ్వర్‌రెడ్డి, ఆనంద్ సాగర్ రాజ గౌడ్, బోటు శ్రీను, బాలచందర్ కోటిగౌడ్, గంధం అంజి,శివకుమార్ ,ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు అనీల్, సోషల్‌మీడియా అధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

ఆత్మకూర్ : పట్టణంలోని గాంధీచౌక్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంలో కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌అధికార ప్రతినిధి కే . నాగరాజు గౌడ్ , జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, యువజన సంఘంనాయకులు తులసిరాజు, మండల అధ్యక్షుడు పరమేష్ ,పట్టణ అధ్యక్షుడు నల్ల గొండ శ్రీనివాసులు, బీసీసెల్ మండల నాయకులు గాండ్ల రఘు, మొ బైల్ ఖాజా, రెహమతుల్లా , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి డెస్క్ : అమరచింత మండల కేంద్రంలో బస్టాండ్ కూడలీలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టి బొమ్మను ఆదివారం దహనం చేశారు. అమరచింత మండలం కేంద్రంలోని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు.. మండల ,పట్టణ కేంద్రాల్లో ధర్నా నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చే శారు. అంతకుముందు మండలంలోని ధర్మపురిలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలో పేతం కోసం చర్చించారు. ఈ కార్యక్ర మంలో కాం గ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి అయూబ్ ఖాన్,మండల అధ్య క్షుడు కేజీ మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కు మా ర్, జిల్లా ఉపాధ్యక్షులు గంగా ధర్ గౌడ్, రాష్ట్ర అధి కార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, భజన కాంగ్రెస్ నియో జకవర్గ అధ్యక్షులు తుల సిరాజ్ , సోషల్ మీడియా తోఫిక్, యువజన మం డల అధ్యక్షుడు శ్యామ్, ఎస్సీ సెల్‌మండల అధ్యక్షుడు ప్రకా శం ధ్యక్షులు శ్యామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోసిగిరి విష్ణు, కిసాన్ సెల్‌మండలఅధ్యక్షుడు లక్ష్మికాంత్ రెడ్డి, హను మంతునాయక్ పాల్గొన్నారు.

పాన్‌గల్ : మండలకేంద్రంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు.. కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు ఆదేశాల మేరకు.. టీఎస్‌పీఎస్సీ పరీ క్షల పేపర్స్ లీకేజ్ వ్యవహారాన్ని నిరసిస్తూ.. కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కార్యదర్శి బుసిరెడ్డిపల్లి కృష్ణ , జిల్లా మహిళా కార్య దర్శి బండి సరో జమ్మ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భూతగాళ్ళ స్వామి, మం డల ఉపాధ్యక్షులు ఇలి యాస్, రంజిత్,మాజీ సర్పంచ్ రామస్వామి,నాయకులు వెంక టేష్, రాజు, మైబూస్, కృష్ణలు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తాం

- ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల



వనపర్తి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, కమ్యూనిస్టు నాయకురాలు కీర్తిశేషులు మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిద్దామని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను లక్ష్మీ నరసింహ కాలనీ, జంగాలగుట్టలో ఆదివారం నిర్వహించారు. మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలమాల వేసి సుశీలమ్మ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తామని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల అన్నారు. ప్రజల హక్కులు వారి సమస్యలపై పోరాడినప్పుడే ఆమెకి ఇచ్చిన ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సుశీలమ్మ రంజబి అరుణ లక్ష్మి ఈశ్వరమ్మ మహేశ్వరి పద్మ వెంకటమ్మ పాల్గొన్నారు.

ఈదురు గాలులకు కూలిన స్తంభాలు

ఆత్మకూరు : అకాలవర్షం.. ఈదురు గాలుల కారణంగా మండలంలోని కేతేపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. మామిడి కాయలు రాలి పోయి అపార నష్టం కలిగించింది.దాదాపు 20 మంది రైతుల మామిడి తోటలోని వంద చెట్ల మామిడి కాయలు రాలి పోయాయి. చెట్లు పూర్తిగా విరిగిపోయాయి. వరిపైర్లు ఒరిగి నేలమట్ట మయ్యాయి. దీంతో తీవ్ర పంట నష్టం వాటిల్లింది. నష్టపోయిన రైతులను ప్రభు త్వం ఆదుకోవాలని సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి , గ్రామ రైతులు కురువ మాసన్న, కుర్వరాజు, కొండారెడ్డి, గొల్ల కొండన్న, హరిజన్ ప్రవీణ,గ్రామస్తులు కోరారు.

వివాహ వేడుకల్లో.. రంగినేని అభిలాష్‌రావు

వీపనగండ్ల : మండలంలోని వల్లభాపురంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సమీర్ ఆహ్వానం మేరకు.. ఆయన సోదరి వివాహ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు హాజరయ్యారు. ఆయన వెంబడి వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్ , జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ రఫీఉద్దీన్ , తాలూకా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వహీద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ బలోపేతానికి కృషి చేయాలి

- రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనపర్తి : వనపర్తి జిల్లాలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్ర కమిటీ క్రమశిక్షణ కమిటీ మెంబర్, నియోజకవర్గ కో ఆర్డినేటర్‌భోజన వెంకటేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజక వర్గ ముఖ్య నాయకులతో వనపర్తి జిల్లా కేంద్రంలో నియోజక వర్గ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో సమావేశమై పార్టీకి సంబంధించిన పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీసును అతి త్వరలోనే ప్రారంభించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, జిల్లా ఉపధ్యక్షుడు చాణక్య, జిల్లా యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి సతీశ్ కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పరమేష్, అన్వర్, నందిమళ్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల, నియోజకవర్గ బాధ్యుల నియామకం

వైఎస్సార్ తెలంగాణ పార్టీ నూతన కమిటీని బూజుల వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నియమించారు. వనపర్తి మండల అధ్యక్షుడిగా కాంతయ్య, యూత్ మండల అధ్యక్షుడుగా సందీప్, పట్టణ యూత్ అధ్యక్షుడిగా లోకేష్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్, వనపర్తి పట్టణ అధ్యక్షుడిగా అడ్వకేట్ శ్యామ్లను నియమించారు. ఈ కార్యక్ర మంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బల్మూరు భాస్కర్, తిరుపతయ్య న్యాయ వాది, సినీయర్ నాయకులు రాజశేఖర్, పెబ్బేరు మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పెబ్బేరు మండల జనరల్ సెక్రెటరీ కృష్టారెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కోన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆత్మకూరు : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ డీసీపీ డైరెక్టర్ కురుమన్న శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ,దళిత నాయకులు సింగంపేట గ్రామానికి చేరుకొని ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ , జిల్లా కార్యదర్శి ఆయుబ్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ గౌడ్, అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేశ్వర్, యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు,కాంగ్రెస్ నాయకులతో పాటు దళిత సంఘ నాయకులు, టీచర్ లింగన్న ,బాలమన్యం, కిషోర్, జానకిరాములు, తిత్తుల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలు పరిష్కరించాలని వినతి

పానగల్ : మండలంలోని శాఖాపూర్ గ్రామస్తులతో కలిసి స్థానిక ఎంపీటీసీ వీ సుబ్బయ్య యాదవ్ , ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ,మండల కో ఆప్షన్‌మెంబర్ అలీమ్ పాషాలు గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఆదివారం కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రం నుంచి శాఖాపూర్ గ్రామం వరకు కదిరేపాడు గ్రామం నుంచి వయా సింగోటం వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు.ఇండ్లు మంజూరు చేయాలని , స్కూల్ వద్ద బ్రిడ్జీ నిర్మించాలని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ దాడులను ఉపేక్షించేది లేదు

- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రజలే మాకు శ్రీరామ రక్షా, కాంగ్రెస్ పార్టీ దాడులకు భయపడేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమ్రాబాద్ మండలం, ఎల్మపల్లిలో బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి సిద్ధమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి, వారిపై దాడులకు పాల్పడటం, పోలీసులపై అసంపూరిత పదజాలాన్ని వాడడం నీ రౌడీయిజం, నీచపు రాజకీయాలకు నిదర్శనమన్నారు. సహనంతో, ఓపికతో ప్రజాస్వామ్య విలువలు కాపాడే బాధ్యతగల పౌరు లుగా మసులుకుంటున్నామని, దాడులే లక్ష్యంగా అని అనుకుంటే రాబోయే రోజులలో చూస్తూ ఊరుకోమని ఉపేక్షించే పరిస్థితి ఉండదని అంతకు రెండింతల ప్రతి దాడులు చేసేందుకు వెనకడుగు వేసే లేదని హెచ్చరిం చారు. కాంగ్రెస్ దాడులకు ప్రేరేపిస్తుంది తప్పా ప్రజలకు మేలు చేయదని ఎద్దేవా చేశారు. వంకేశ్వరం గ్రామానికి చెందిన బుచ్చి రాములు కుమార్తె నిఖిత మృతి పట్ల కాంగ్రెస్ అసత్య ఆరోపణలు చేసి రాజకీయంగా లబ్ది పొందడం సరికాదన్నారు. నిఖిత కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నిఖిత మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్ర మంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి అరుణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరాం, కౌన్సిలర్లు రమేష్ రావ్, తగరం శ్రీను, మైనా రిటీ నాయకులు ఎండీ అమ్మినోదిన్, బల్మూర్ ఎంపీపీ అరుణ, నాయకులు లోక్య నాయక్, రాజేశ్వర్ రెడ్డి, విష్ణుమూర్తి, పర్వతాలు, రవీందర్ రెడ్డి, చెన్నకేశవులు, తిరుపతి యాదవ్, శంకర్ మాదిగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎం దశరథం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దానివల్ల కార్మిక రైతాంగ కర్షకుల హక్కులను హరిస్తుందని, అందరూ సంఘటితం అయ్యే కాలం ఆసన్నమైందని అందుకోసం అందరూ ప్రతిఘటించడానికి ముందుకు రావాలని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఎం దశరథం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కల్వకోల్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న జరిగే మహా సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని ఎందుకుబైకు జాత ప్రారంభించడం జరిగింది ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దశరథం, సిఐటియు జిల్లా నాయకులు పెబ్బేటి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జల్లాపురం సురేందర్, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు రాములు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా కరోనా కష్టకాలంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించాల్సింది పోయి ఉన్న ఉద్యోగాలను తొలగించడం దుర్మార్గమన్నారు. నూతన వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి రైతులను భూమి నుంచి దూరం చేయడమే తప్ప మరొకటి కాదని ప్రజలు రైతులు చైతన్యమై దేశ రాజధానిలో పోరాటం చేస్తే చట్టాలను వెనక్కితగ్గిన చరిత్ర రైతాంగానికి దక్కిందని వారు గుర్తు చేశారు. దేశంలో రైతులు పండించే పంటకు మద్దతు ధరను ప్రకటించాలని, దీన్ని తట్టరూపకంగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికుల రైతుల, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. దేశ రైతాంగం ఏడాదికి పైగా చేసిన సమరశీల పోరాటదాటి కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి సంవత్సరం దాటింద ని అయినా దొడ్డిదారిన అవే విధానాలను ఏకపక్షంగా అమలు చేస్తున్నది. విదేశీ, స్వదేశీ బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నది, దేశంలో వ్యవసాయ పరిశ్రామిక సేవ రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మోడీ సర్కారుకు పట్టడం లేదని, పేదరికం నిరుద్యోగం ద్రవ్యోల్బణం తీవ్ర సమస్యలుగా దేశ ప్రజలను పట్టిపీడిస్తున్నాయి వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాములు ,ఎల్లయ్య, నరసయ్య, సాయిరాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా క్రీడల్లో ఖ్యాతిని చాటాలి

నవతెలంగాణ- కందనూలు

ఈ నెల 19న గోల్కొండలోని ఆర్టిలరీ సెంటర్‌లో జరగబోయే తెలంగాణ స్టేట్ ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి 17మంది క్రీడాకారిణు లు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న కల్వకుర్తి సమీపంలో సీబీఎం కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపికల్లో నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు 17మంది క్రీడాకారిణులను ఎంపిక చేయడం జరిగిందని, ఈ ఎంపికైన క్రీడాకారిణులు ఈ నెల 19న గోల్కొండలోని ఆర్టిలరీ సెంటర్‌లో జక్రీడాకారిణిలు రాష్ట్ర స్థాయికి ఎంపికవడంపై అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ విజేందర్‌యాదవ్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు క్రీడాకారిణులను అభినందించారు.

అకాల వర్షం.. అపార నష్టం

- భారీగా ఈదురుగాలులు, వనగండ్ల వాన నేలకొరిగిన మామిడి
- తోటలలోని విరిగిపడిన చెట్లు, విద్యుత్‌స్తంభాలు
- భారీగా నష్టపోయిన మామిడి రైతులు, కూరగాయల రైతులు

నవతెలంగాణ -పెద్దకొతపల్లి

మండలంలోని శనివారం రాత్రి అకాల వర్షం, భారీగా ఈదురు గాలులు, వనగండ్ల వాన కురవడంతో మండలంలోని చంద్రకల్, మరికల్, సాతాపూర్, కల్వకోల్, బాచారం, పెద్దకొత్తపల్లి తదితర గ్రామాల్లో మామిడి తోటలలోని మామిడి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి. అదేవిధంగా కూరగాయల తోటలు వనగండ్ల వాన కురువడంతో పాడైపోయాయి. ముఖ్యంగా మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న వందలాది మామిడి తోటలు ఈదురు గాలులకు విరిగి నేలకు ఒరిగిపోయాయి. దీంతో మామిడికాయలన్నీ రాలిపోయాయి, కూరగాయల తోటలు పాడైపోయాయి, తోటలను చూసిన రైతులు దిక్కు తోచని స్థితిలోపడ్డారు. లక్షలాది రూపాయలు కట్టి తోటలను లీజుకు తీసుకున్నామని అవి కాయలు కాయకముందే చిన్న చిన్న మామిడికాయలు నేలపాలైయ్యాయని, రైతులు తమ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్‌స్తంభాలు పడిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. చిరు వ్యాపారస్తులు విద్యుత్ సౌకర్యం లేనందున నష్టపోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వైపుల ఉన్న చెట్లు నేల ఒరిగిపడడంతో వాహనదా రులకు అంతరాయం కలిగింది. వనగండ్ల వర్షంతో మామిడి తోటలన్నీ పాడైపోయాయని మామిడికాయలు చేతికి రావని వాటికి గిట్టుబాటు ధర ఉండదని తాము లక్షల్లో పోసిన డబ్బులు తీర్చలేమని అందుకోసం ప్రభుత్వం ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

నేటితో ముగియనున్న ఐదోతరగతి గురుకుల సెట్

- ప్రిన్సిపల్ కొండపనేని సాయిలత

నవతెలంగాణ -తెలకపల్లి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఐదోతరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 ఆఖరు తేదీగా ఉందని, ఎవరైతే దరఖాస్తు చేసుకోలేదో వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కొండపనేని సాయిలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదోతరగతిలో ప్రవేశంకోసం ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని, అందుకు గడువు పెంచినందున ఈ నెల 20 వరకు దరఖా స్తు చేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇట్టి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉంటుందని ప్రిన్సిపాల్ సాయిలత తెలిపారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 5వ తరగతి లో ప్రవేశం కొరకు విటిజి సెట్2023దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 వ తేదీ సోమవారం ఆఖరు తేదీకి ఉందని, ఎవరైతే అప్లయ్ చేసుకోలేదో వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అకుల్ ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. ప్రస్తుతం4 వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి లో ప్రవేశం కోసం ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని, అందుకు గడువు పెంచినందున 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ నెల 23న ఉంటుందనీ ఆయన తెలిపారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి



- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివ వర్మ

కొల్లాపూర్ : మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ యాత్ర నిర్వహించడం జరిగింది. తెలంగాణ వ్యవసాయకార్మికసంఘం సిఐటియు తెలంగాణ రైతు సంఘం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ యాత్ర మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో తిరుగుతూ బిజెపి ప్రభుత్వ యొక్క వ్యతిరేక విధానాలపై ప్రచారం నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని. కనీస వేతనాల అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం అధికారం కొస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీచేస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చాలని వివిధ దేశాల లో కార్పొరేట్ పరిశ్రమలు సంస్థల వారు దాచుకున్న నల్లధనాన్ని వెలికితీసి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభు త్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ ఆ ర్యాలీకి అనుబంధంగా మద్దూర్, కిసాన్ సంఘ ర్ష యాత్రను జయప్రద చేయాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో అమ లు చేస్తున్న కార్పొరేటర్ మతోన్మాద అనుకూల విధానాలను కార్మిక రైతు వ్యవసా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు చైతన్యం కల్పించేందుకు యాత్రను ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. కార్మిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఈఎస్ఐ, పిఎఫ్ తదితర సౌకర్యాలను రోజురోజు తగ్గిస్తూ కార్మిక జీవి తాలు మరింత దిగజా రుతున్నాయన్నారు. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరల పెరుగుదలను అరికట్టి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజ లకు ధరలను అం దుబాటులో ఉంచాలని, పెట్రోల్ గ్యాస్ డీజిల్ పై ధరలను అదుపు చేయాలని తదిత ర డిమాండ్లతో ఈ యాత్ర కొల్లాపూర్‌లో ఉన్న అన్ని గ్రామాల్లో జరుగుతుందని బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్5న జరుగుచలో ఢిల్లీ 10 లక్షల మందితో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ జిల్లా నాయకు లు సలీం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మహమూద్, కెవిపిఎస్ మండల కార్యదర్శి బత్తి ని రాజు,నాగరాజు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తరుణ్, రామకృష్ణ, శ్రీకాంత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని టీఆర్ఎస్ పార్టీని గద్దె దించి, యు వతకు చేయూతనిచ్చి, దేశంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయడం ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బయ్యపు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బయ్యపు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ 1పేపర్ లీకేజీతో మనస్తాపానికి గురై సిరిసిల్లకు చెందిన నవీన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసీసీ అధ్యక్షులు వేముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు, టిపిసిసి సభ్యులు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యపు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. నవీన్ కుమార్ ది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్య అని నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యువతకు రాష్ట్రంలోని ప్రజలకు మంచి రోజులు వచ్చే కాలం దగ్గరలో ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భయభ్రాంతులకు కాంగ్రెస్ కార్యకర్తలు భయపడడానికి సిద్ధంగా లేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బయ్యపు విష్ణువర్ధన్ రెడ్డి, సేవాదళ్ మండల అధ్యక్షులు ఆరేపల్లీ శ్రీను, ముష్టిపల్లి సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య, కొల్లాపూర్ తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షులు బాల పేరు ముష్టి పల్లి ఎంపీటీసీ కాజా మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నకారముల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మొలకలపల్లి రామస్వామి,వెంకటస్వామి, ఇక్బాల్, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వెంకటస్వామి, మండల యూత్ కో -ఆర్డినేటర్ నాగ బాబు, చంద్రకల్ నాయకులు బండి సాయిబాబు, కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గన్నారు.



గ్రామాల అభివృద్దే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయం

- ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

నవ తెలంగాణ- వెల్దండ

గ్రామాల అభివృద్దే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమని ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొట్రలో ఆదివారం ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు రాఘవేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా గ్రామస్తులతో కలిసి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆంజనేయ స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన దేవా లయాలను పరిశీలించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య దేవాల యం, యాదవ కులస్తుల మైసమ్మ దేవాలయం, చెన్న కేశవ దేవాలయం, ఎల్లమ్మ ఆలయాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లా డు తూ.. పేదల కష్ట సుఖాలు తనకు తెలుసనీ, తన చిన్నప్పుడు ఎన్నో కష్టాలు ఎదు ర్కొని ఈ స్థాయికి వచ్చాననీ గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్క రిం చేందుకు ఐక్యత ఫౌండేషన్ ముందుంటుందని ఆయన తెలిపారు. తనను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న ప్రజలకు రాబోయే రోజుల్లో వారికి మరింత విస్తృ తమైన సేవలు అందించడానికి ముందుంటానన్నారు. ఈ సందర్భంగా రాఘవేం దర్ రెడ్డిని పూలమాలలు శాలువాలతో ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యులు రాములు , షాంపూరి శ్రీను, రవిందర్, అల్లాజి, అంజయ్య, రవీందర్ యాదవ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్, కొండల్ యాదవ్, జగన్, చంద్రశేఖర్, రమేష్ గౌడ్ తదిరులు పాల్గొన్నారు.



ప్రజలకు ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్

నవతెలంగాణ-బల్మూరు

దేశంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా బడా పెట్టు బడిదారులకు కట్టబెట్టడం బడుగుబలహీన వర్గాలకు రిజర్వేషన్లు లేకుండా చేయ డమే తప్ప మరొకటిది కాదని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంక ర్ నాయక్ అన్నారు. ఏప్రిల్ 5న కార్మిక రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ఆదివా రం అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జీపుజాతను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు దేశంలో నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి కరోనా సమయంలో కష్టకాలంలో ఉన్నవారందరికీ 50లక్షల ఉద్యోగాలను తొలగిం చడం దుర్మార్గమని వారు హెచ్చరిరారు. కార్మికుల హక్కు లను కాలరాస్తూ కనీస వేతనం ఇవ్వకుండా యూనియన్ పెట్టుకోకుం డా చట్టాల ను ధ్వంసం చేయడం కేంద్ర ప్రభు త్వానికి తగదని వారు హెచ్చరించారు. దేశం లో ఉపాధిహామీ చట్టంకోసం వివిధ పోరాటాలు చేసి సాధించకుంటే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో డబ్బులు కేటాయిం చకుండా ఉపాధిహామీని నిర్వీర్యం చేయడం కోసమేనని వారు గుర్తు చేశారు. దేశ రాజధానిలో ఏప్రిల్ 5న జరిగే సంఘర్ష ర్యా లీని లక్షలాదిమంది తరలివచ్చి జయప్ర దం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్, నిర్మల, తిరుపతయ్య, ఆంజ య్య, దేవేందర్, సత్యం, రైతులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కందనూలు

ఈ నెల 31న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ముభరత్, బండి లక్ష్మీపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్ధంగా కేటాయించాల్సిన 15శాతం నిధులను కేటాయించకుండా దళితులను మోసం చేశార న్నారు. కేటాయించిన కొద్దిపాటి నిధులను దళితుల అభివృద్ధికి ఖర్చు పెట్టకుండా ఇతర పథకాలకు మళ్లిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో దళి తుల ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయంకోసం, కులవివక్షత నిర్మూలనకోసం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మరింత బలోపేతం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను నిర్వహించేందుకు భవిష్యత్ కార్యా చరణను ఈ మహాసభలలో రూపొందించుకొని రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేయడా నికి మహాసభ దిక్సూచి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారేడు శివశంకర్, పద్మమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

దారిద్ర్య రేఖకు దిగువన ఉండి ఇండ్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డబుల్ బెడ్రూం ఇండ్లకు స్థానికులు మాత్రమే అర్హులని, ఎక్కడ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అక్కడి నిరుపేదలు మాత్రమే మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అచ్చంపేట మున్సిపాలిటీలో 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 240 ఇండ్లు, పెద్దముద్దనూర్‌లో 30డబుల్ బెడ్రూం ఇండ్లు వెరసి 420 ఇండ్లు నిరుపేదలకు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. అక్కడి స్థానికులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అని తెలిపారు. మార్చి 21 నుండి మార్చి 27 లోపల మీ సేవా కేంద్రాల్లో తగిన ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డు, ఓటర్ ఐడీకార్డు, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, కుల ధ్రువీకరణ పత్రం, ఇటీవలి ఆదాయ ధ్రువ పత్రం, కుటుంబ సభ్యులు వివరాలతో మీ సేవా కేంద్రంలో రూ. 45 మాత్రమే డాక్యుమెంటేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మార్చి 29న అధికారులు స్థానికంగా గ్రామసభ నిర్వహించి నిబంధనల అనుసారం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు.

మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

నవతెలంగాణ- కందనూలు



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఆమె ప్రథమ వర్ధంతిని సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం పేదప్రజల విముక్తి కోసం జరిగిన సాహిదరైతాంగ పోరాటంలో పదహారేళ్ల వయస్సులోనే పాల్గొని నైజాంకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని అన్నారు. నైజాం రజాకార్లు ఆమెపై అనేకసార్లు హత్యలకు ప్రయత్నించిన ప్రజల మద్దతుతో బయటపడిందని అన్నారు. మహిళల హక్కులకోసం వారి చైతన్యం కోసం చివరి కంఠం వరకు పోరాడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, మండల కార్యదర్శి జి అశోక్, మండల కమిటీ సభ్యులు రామయ్య, శ్రీనివాస్, నాయకులు నరసింహ, నరసింహగౌడ్, వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

22న ఉగాది కవిసమ్మేళనం

నవతెలంగాణ -కందనూలు

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 22 బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని సిఎన్ఆర్ హైస్కూల్లో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య , ప్రదానకార్యదర్శి వహీద్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మేళనంలో సామాజిక అంశంపై తమ కవిత్వాన్ని చదివి వినిపించాలని కోరారు. జిల్లాలోని కవులు సాహితీమిత్రులు హాజరై తమ కవిత్వాన్ని వినిపించాలని కోరారు.

అఖిలపక్ష బందును విజయవంతం చేయండి

నవ తెలంగాణ- కందనూలు

. ఈ నెల 6న అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గురుకుల పాఠశా లలో నిఖిత ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని అదే పాఠశాలలో హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటన అందరికీ తెలిసిందే.. పాఠశాల యాజమాన్యం ఆత్మహత్యగా చిత్రీకించి వారి కుటుంబానికి మృతదేహాన్ని అప్ప చెప్పడం బాధాకరమైన విషయమని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జట్టి ధర్మరాజు, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ గూట విజయ్ ఖండించారు. శనివారం నాగర్ కర్నూల్‌లోని సింగిల్ విండో కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిఖిత మృతి హత్య ఆత్మహత్య తేల్చేందుకు గతవారం రోజుల నుంచి అఖిలపక్ష ఆధ్వర్యంలో అచ్చంపేట ప్రాంతంలో ఆందోళనచేస్తే అక్కడి పోలీసు అధికారులు స్పందించి పోస్టుమార్టం చేశారని, అప్పుడే నిఖితది హత్యగా తెలిసిపోయిందని వారు అన్నారు. ఈ పోరాటమంతా ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ బాధిత కుటుంబాలను పరామర్శించి జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి హత్యచేశారని నిర్ధారణ చేసిన తర్వాతనే అధికార యంత్రాంగం చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి నానా తంటాలు పడుతున్నారని అన్నారు. ఈ నెల 25న జిల్లా కేంద్రంలో అఖిలపక్ష ఆధ్వర్యంలో బందుకు పిలుపునివ్వడం చేశామని అందరూ సహకరించి నిఖిత కుటుంబానికి న్యాయం కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. అఖిలపక్ష ఆధ్వర్యంలో చేపట్టే బందును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ నాయకులు దశరథం, నల్లగంటి నాగన్న , ఉమ్మడి జిల్లా ఎంఎస్పీ ఇన్చార్జి టైగర్ జంగయ్య, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడిదల రాము, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీను, బీసీ సంక్షేమ నాయకులు కోళ్ల నిరంజన్, బీ ఎస్పీ జిల్లా నాయకులు పృధ్వీరాజ్, బిజెపి జిల్లా నాయకులు ప్రమోద్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు మోహన్, ఎంఎస్పీ మండల నాయకులు తిమ్మగళ్ల కురుమయ్య, చిన్నగాల లక్ష్మణ్, మిద్దె నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల చైతన్యం కోసమే పాదయాత్ర



నవతెలంగాణ - గట్టు

మండలంలోని గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మూడో రోజు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర మండలంలోని ఆదివారం ఉదయం గట్టు నుంచి సల్కాపురం, రాయపురం, మరియు కె.టి.దొడ్డి మండలంలోని మల్లాపురం తాండ వరకు ఆత్మగౌరవ పాదయాత్ర కొనసాగింది. కెటిదొడ్డి మండలంలోని మల్లాపురం తాండలో మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత సాయంత్రం సిద్దోనిపల్లి తాండ, మల్లాపురం, తారాపురం నుండి చివరకు చింతలకుంట గ్రామానికి చేరింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా సల్కాపురం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్‌కి గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదవర్గాలను చైతన్యం చేయడానికి నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రను ప్రారంభం చేయడం జరిగిందని అన్నారు. గ్రామ గ్రామాన ప్రజలను ఐక్యమత్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో గద్వాల కోటపై బహుజన జండా ఎగరాలంటే మహనీయుడు అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే బలమైన ఆయుధంతో కుటుంబ పాలనకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాగేష్, వీరేష్, వామన్ పల్లి, రంగస్వామి, పరుషరాముడు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయాకర్, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్‌గౌడ్, ఏసు, రాము, ఎల్లేష్, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డ్‌ల క్యాంపు ఏర్పాటు

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కారులను అప్లై చేసుకోవడానికి క్యాంప్ ఏర్పడు చేయడం జరిగిందని బిజెపి గ్రామ అధ్యక్షుడు ఆర్ నరసింహ తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కారులను పొందాలని సూచించారు. క్యాంపులో కార్డుల కోసం గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు

కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల కేంద్రమైన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పేపర్‌లీక్ వ్యవహారంలో పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలని నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు లింగం, రమేష్, ఇమ్రాన్, సాజిత్, మధు, నర్సింహులు, విద్యాసాగర్, విజయ్, అనిల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ -ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి కి కాల్ ఫ్రాక్చర్ అయిందని తెలుసుకొని తన సగృహానికి వెళ్లి మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ పరామర్శించారు. ఆయనతో పాటు జోగులాంబ గద్వాల జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి, చిన్ని బాబు, రుక్మానందరెడ్డి, అలంపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి, సేవాదళ్ సులోచనమ్మ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ద్వారా ప్రజలలో మంచి స్పందన ఉందని ఏ ప్రభుత్వం చేయలేని సంక్షేమ పథకాలను చేసి చూపించారని అన్నారు. వనపర్తి జిల్లా వివిధ రంగాలలో రాణిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, గంధం పరంజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

22వ వార్డులో ఇంటింటికీ తెలుగుదేశం

నవతెలంగాణ- వనపర్తి రూరల్ :

వనపర్తి జిల్లా కేంద్రంలోని 22 వార్డులో ఆదివారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శారద, నందిమల్ల అశోక్ పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారని తెలుగుదేశం పార్టీ మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందన్నారు. మహిళలు, ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. రావుల హయాంలో జరిగినటువంటి అభివృద్ధిని వివరించారు. ఇప్పుడు ఉన్నటువంటి అరాచక పాలన గూర్చి వివరించి మరోసారి తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దస్తగిరి, రవి యాదవ్, ఎండి గౌస్, నందిమల్ల రమేష్ ,డీ బాలరాజు, ఖాదర్, ఫారుక్ ,శంకర్ ,అనిల్, భాగ్యమ్మ, లలిత ,పారిజాత, రమాదేవి, సురేఖ, మంగమ్మ, జయమ్మ, పెద్ద బాలయ్య, చిన్న బాలయ్య, రాము, మురళి, బషీర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌వోసీ అందజేత



నవ తెలంగాణ -నారాయణపట టౌన్

దామరగిద్ద మండలం ఉడుమల గిద్ద గ్రామానికి చెందిన గొల్ల రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయన మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చొరవతో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 60 వేల ఎల్‌వోసీ పత్రాన్ని రాష్ట్ర సీపీఎం నాయకులు భూపాల్ చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీపీఎం ఎల్లవేళలా పేదల పక్షాన ఉండి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గోపాల్, నాయకులు ప్రకాష్, బుగ్గప్ప, మల్లేష్, దామోదర్, గోపాల్, అశోక్, ఉషప్ప, వెంకటప్ప, నర్సింహులు, దేవేంద్రప్ప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లక్షా 30వేల 202 మందికి కంటి పరీక్షలు

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ- ధరూర్

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఇప్పటివరకు ఒక లక్షా 30వేల 202 మందికి కంటి పరీక్షలు నిర్వహిం చినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. కంటి వైద్య పరీక్షలకు అర్హులైన వారిలో ఇప్పటివరకు 52శాతం ప్రజలు కంటి పరీక్షలు కంటి వెలుగు కార్యక్రమం కింద పూర్తి పరీక్షలు చేసుకున్నట్లు ఇందులో 62,494 మంది పురుషులు ,67,708 మంది మహిళలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. కంటి వెలుగు వైద్య పరీక్షల నిర్వహణలో భాగంగా జిల్లాలో 255 గ్రామ పంచాయతీలకుగాను ఇప్పటివరకు 85 గ్రామపంచాయతీలలో కంటి వైద్య పరీక్షలను పూర్తి చేసినట్లు తెలిపారు. 170 గ్రామ గ్రామ పంచాయతీలలో కార్యక్రమం పురోగతిలో ఉందని, 84 మున్సిపల్ వార్డులకు గాను 56 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 28 మున్సిపల్ వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఇప్ప టివరకు 15,804 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 5,725 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయాల్సి ఉందని, ఇందులో 40 సంవ త్స రాలలోపు ఉన్నవారు 1,897 ఉండగా, 40 సంవత్సరాలు పైబడిన వారు 13,818 మంది ఉన్నారని తెలిపారు. 16,336 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఇచ్చేందుకు గుర్తించామని, ఇందులో 5,725 ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 10, 611 మందికి ఇవ్వాల్సి ఉందని తెలిపారు. 98 వేల రెండు వందల ముప్పై రెండు మందికి ఎలాంటి కంటి సమస్యలు లేనివారిగా కంటి వైద్య పరీక్షల సందర్భంగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు అందరు సద్వినియోగం చేసు కోవాలని కలెక్టర్ కోరారు..

రైతులను వెంటనే విడుదల చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్ స్వామి



నవతెలంగాణ -గట్టు

చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను రద్దు చేయాలని కోరుతూ గత 425 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అరెస్టు చేసిన రైతులందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రైతులకు ప్రయోజనం లేని రిజర్వాయర్‌ను రద్దుచేయాలని కోరుతూ చిన్నోనిపల్లి, బోయిల గూడెం, ఇందువాసి, చాగదోన, లింగాపురం రైతులు గత 425 రోజులుగా రిజ ర్వాయర్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. అర్ధరాత్రి పూట గ్రామాల్లోకి పోలీసులు వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దీక్షలో పాల్గొంటున్న రైతులను అక్రమంగా అరెస్టులు చేశారని, వివిధ పోలీస్‌స్టేషన్లలో వారిని ఉంచి బైండోవర్ కేసులు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ చర్యలన్నింటిని ఉపసంహరించుకోవాలన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్ణీత గడువులోగా ప్రాజెక్టు పూర్తి చేయకపోతే భూములు తిరిగి రైతుల కు స్వాధీనం చేయాలన్నారు. తక్షణమే అరెస్టు చేసిన రైతులందరినీ బేషరతుగా విడుదల చేయాలని, ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని, రైతుల భూములు రైతులకే తిరిగి స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామితోపాటు జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేరు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న : రిజర్వాయర్ పనులను నిలిపివేయాలని, చిన్నోనిపల్లి రిజర్వాయ ర్‌ను రద్దు చేయాలని కోరుతూ గత 425 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని రైతుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు ప్రయోజనం లేని రిజర్వాయర్‌ను రద్దు చేయాలని కోరుతూ చిన్నోనిపల్లి, బోయిలగూడెం, ఇందువాసి, చాగదోన, లింగాపురం రైతులు గత 425రోజులుగా రిజర్వాయర్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. అర్ధరాత్రిపూట గ్రామాల్లోకి పోలీసులు వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దీక్షలో పాల్గొంటున్న రైతులను అక్రమంగా అరెస్టులు చేశారని, వివిధ పోలీస్‌స్టేషన్లలో వారిని ఉంచి బైండోవర్‌కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ చర్యలన్నింటిని ఉపసంహరించుకోవాలని అన్నారు. తక్షణ మే అరెస్టు చేసిన రైతులందరినీ బేషరతుగా విడుదల చేయాలని, ప్రాజెక్టు పనుల ను నిలిపివేయాలని, రైతుల భూములు రైతులకే తిరిగి స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి తోపాటు జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేరు నరసింహ పాల్గొన్నారు.

పేటలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



నారాయణపేట టౌన్: నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో గల 5,7,8,12,17 వార్డులలో నియోజకవర్గ కో -కన్వీనర్ వినాయ మిత్ర యాదవ్ ఆధ్వర్యంలో తిరుగుతూ ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు నేటి ప్రభుత్వాలు పేర్లు మార్పిడిచేసి పథకాలను కొనసాగిస్తున్నారని అన్నారు. రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. సామాన్య ప్రజల కోరికలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం నినాదంతో ముందుకెళ్లారని ఆయన ఆశయ సాధన కోసం మేమంతా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షుడు గంటనోళ్ల గోపాల్‌యాదవ్, సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, శివకుమార్, గోపి, సత్యనారాయణగౌడ్, బన్నయ్యస్వామి, కిష్టప్ప పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పురస్కారం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడికి శ్రీకర ఫౌండేషన్ మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాన్ని అందజే సినట్లు శ్రీకర ఫౌండేషన్ సభ్యులు మెట్టుకాడి శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సే లక్ష్యం గా పనిచేస్తున్న కాగితాల మధు రాష్ట్రవ్యాప్తంగా యువశక్తి ద్వారా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారని అన్నారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ చెందిన కాగితాల మధు ముదిరాజ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ యువశక్తి ఫౌండేషన్ స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర సమయంలో రక్తదానం, సోషల్ సర్వీస్ చేస్తూ పేదలకు అన్నదానం సేవలను నిర్వహిస్తున్నారన్నారు.ఎంతమంది విద్యార్థులకు ఆయన చేయూతనందిస్తున్న విషయాన్ని శ్రీకర ఫౌండేషన్ వారు గమనించి వారికి ఈ పురస్కారం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ పురస్కారానికి సహకరించిన ఫౌండేషన్ సభ్యులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీను, పద్మ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు నష్టపరిహారం చెల్లించాలి: పీడీఎస్‌యూ

నవతెలంగాణ -ధరూర్

మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండు రోజులనుండి కురుస్తున్న వర్షాలకు వరిపంట, మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలపా లైన ట్లు తెలిపారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాలను సందర్శించి రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సుమారు ఒక్క ఎకరా కు దాదాపు రూ.3వేలు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వ్యవసాయ క్షేత్రంలో స్తంభాలు విరిగిపోయి కిందపడడం జరిగిందని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతులు జిలానిసాబ్, అన్వర్, దేవన్న, జాఫర్, భాష, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

గట్టు : కురుస్తున్న వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా అన్నారు. జిల్లా అధ్యక్షుడు హలీం పాషా మాట్లాడుతూ.. పెంచికల పాడులో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రెండు రోజులనుండి కురుస్తున్న వర్షాలకు వరి పంటలు, మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలపా లైందన్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాలను సందర్శించి రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వ్యవసాయ క్షేత్రంలో స్తంభా లు విరిగిపోయి కిందపడడం జరిగిందని, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే మర మ్మతులు చేయాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు జిలాని సాబ్, అన్వర్, దేవన్న, జాఫర్, మద్దుము, భాష, వీరన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ- ధరూర్

చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను రద్దు చేయాలని కోరుతూ గత 425 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకట స్వామి డిమాండ్ చేశారు. చిన్నోనిపల్లి, బోయిలగూడెం, ఇందువాసి, చాగదోన మరియు లింగాపురం రైతులు గత 425 రోజులుగా రిజర్వాయర్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. అర్ధరాత్రి పూట గ్రామాల్లోకి పోలీసులు వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దీక్షలో పాల్గొంటున్న రైతులను అక్రమంగా అరెస్టులు చేశారని ప్రభుత్వం తక్షణమే చర్యలన్నింటిని ఉపసంహరించుకోవాలని అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన రైతులందరినీ బేషరతుగా విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామితో పాటు జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేరు నరసింహ పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



నవ తెలంగాణ -ఊట్కూర్

క్రీడాలలో గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలని సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జై భీమ్ యూసీఎల్ సీజన్ 3 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ఆయన ప్రధానం చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాల న్నారు. క్రీడలు ఆడడంతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వానికి ఎంతగానో దోహ దపడుతుందన్నారు. యువత క్రీడారంగాల్లో రాణిస్తూ గ్రామానికి జాతీయ రాష్ట్రస్థా యిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. నిర్వా హకులు గౌతం రాజకుమార్, ఎంపర్ గోపాల్ స్టీఫెన్ భరత్‌తో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం



నవ తెలంగాణ -గట్టు

నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా మండల పరిధిలోని చిన్నోనిపల్లి దగ్గర నిర్మాణం చేస్తున్న రిజర్వాయర్‌ను రద్దు చేయాలన్న న్యాయమైన డిమాండ్లతో దాదాపు రైతులు 422 రోజులుగా ఐదు గ్రామాల నిర్వాసితులు దీక్ష చేస్తున్నవారిని పోలీసులు అక్రమంగా గ్రామాల్లోకి వెళ్లి నిర్వాసితుల ఇంటిముందర పహారకాసి అరెస్టులుచేసి అర్ధరాత్రి వేళలో పోలీస్‌స్టేషన్లకు తీసుకెళ్లడం అప్రజాస్వామికమని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా మండల పరిధిలోని చిన్నోనిపల్లి వద్ద ఆయకట్టలేని రిజర్వాయర్ నిర్మించేం దుకు 2005లో సర్వే చేసి 2006లో 2,650 పైగా భూమిని సేకరించారు. దీంతో 422 రోజులుగా చిన్నోనిపల్లి, ఇందువాసి, లింగాపురం, బోయల గూడెం, చాగదోణ నిర్వాసితులు చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నా రని, అలాగే ఆ గ్రామాలకు వెళ్లే దార్లలో పోలీసులు భారీకేడ్లను వేసి ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని మండిపడ్డారు. నిర్వాసితులు చేస్తున్న దీక్షకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పూర్తి మద్దతు ఉంటుందని ఎలాంటి ఆయకట్టు లేకుండా నిర్మాణం చేస్తున్న రిజర్వాయర్‌ను రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, వీరేష్, నాగేష్, మండల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయా కర్, ఆలూరు వెంకట్రాములు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్,కార్యదర్శి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నామ స్తుపాన్ని దర్శించుకున్న యూపీ ముఖ్యమంత్రి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి ఆ సీతమ్మ తల్లి శ్రీరామచంద్రుని, హనుమంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వారి సతీమణి మర్రి జమున దంపతులు నిర్మించిన 28 కోట్ల లిఖిత శ్రీరామ నామ స్తూపన్ని దర్శించుకోవడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి యోగిని ఎమ్మెల్యే దంప తులు ఘనంగా సన్మానించారు. ఆదివారం అయోధ్య క్షేత్రంలో శ్రీరామచంద్రుని జన్మ స్థలం ఆసర్బి భవన్ దగ్గర నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నిర్మించిన 28 కోట్ల లిఖిత శ్రీరామ నామ స్తూపన్ని దర్శించుకున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్థూపంలో శ్రీరామచంద్రునికి ప్రత్యేక పూజలు చేసిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 28 కోట్ల శ్రీరామనామ స్థూపాన్ని నిర్మించడం చాలా సంతోషకరా విషయమని అన్నారు. మర్రి జనార్దన్ రెడ్డి రామభక్తుడని అని అన్నారు. వారి సంకల్ప దీక్షలో భాగంగా గత కొన్ని రోజులుగా 28 కోట్ల శ్రీరామనామ స్థూపాన్ని నిర్మించి అందులో 28 కోట్ల శ్రీరామ నామ బుక్కులను ప్రతిష్టించి, సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుని విగ్రహాలను ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా వేద పండితులతో హెూమ కార్యక్రమాలతో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆ సీతమ్మ తల్లి శ్రీరామచంద్రుని హనుమంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వుంటాయి అని అన్నారు. అనంతరం సీఎం యోగి ఆదిత్యనాథ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి మర్రి వెంకట్ రెడ్డి దంపతులు తిమ్మాజిపేట గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ జిల్లా మార్కెట్ డైరెక్టర్ కవిత తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర అధ్యక్షుడు గంధం సుమన్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహా నికి ఎక్కడానికి మెట్లు ఏర్పాటు చేయాలని దాని చుట్టూ గ్రిల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గంధం సుమన్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రోడ్డు విస్తరణలో అంబేద్కర్ విగ్రహం పక్కకు మార్చారని ఇప్పుడు ఆ విగ్రహానికి పూలమాలలు, పాలాభిషేకాలు చేయాలంటే ఎక్కడానికి మార్గం లేదని సంబంధిత అధికారులు ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి లోపు మెట్లు, దాని చుట్టూ గ్రిల్, ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.